జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త. కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 15-10-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 484 పేజీలు: 4 వెల : రూ.7


వైసీపీ కార్యకర్తలంటే పోలీసులకు

## ఎందుకింత కక్ష

* ఎవరి మెప్పు కోసం ఈ కేసులు * మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు * కాశీబుగ్గ పీఎస్ ఆవరణలో సీదిరి నిరసన * అర్ధరాత్రి వరకూ హైడ్రామా * నచ్చజెప్పిన పోలీసులు

**పలాస, అక్టోబరు14 (వార్త):** వైసీపీ కార్యకర్తలంటే పోలీసులకు ఎందుకింత కక్ష అని, ఎవరి మెప్పు కోసం ఇలా చేస్తున్నారని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు. వైసీపీ కార్యకర్తను మంగళవారం కాశీబుగ్గ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అనుచరులతో కలిసి మంగళవారం అర్ధరాత్రి వరకూ కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీదిరి మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని జిల్లా పోలీసు అధికారులు తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. దీన్ని తాము ఖండిస్తున్నామన్నారు. తక్షణం వైసీపీ కార్యకర్తను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఇన్‌ఛార్జి డీఎస్పీ లక్ష్మణరావు, సీఐ సూర్యనారాయణలు మాజీ మంత్రికి సర్దిచెప్పి అర్ధరాత్రి పంపించివేశారు.



* పేదలకు ఉచిత వైద్యసేవలు అందనివ్వరా? * ప్రజారోగ్యంపై ఇదేనా మీ చిత్తశుద్ధి * కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి * లేకుంటే ప్రజాగ్రహం తప్పదు * మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు



# మెడికల్ కాలేజీలు.. ప్రైవేట్‌పరమేంటి?

**శ్రీకాకుళం, అక్టోబరు 14 (వార్త):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో ప్రజలను ప్రైవేటు ఆస్పత్రులకు బలిచ్చే కార్యక్రమం వెంటనే ఆపాలని, లేదంటే వైసీపీ తరఫున ఉద్యమిస్తామని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్య, వైద్య రంగాలను ప్రైవేటు యాజమాన్యాల కిందకు తీసుకువెళ్ళి, విద్యార్థులు, పేదల జీవితాలతో చెలగాటం ఆడేందుకు సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజా పోరాటంతోనే అడ్డుకుంటామన్నారు. బాధ్యతారహితంగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్కార్ మెడలు వంచి, దానిని ఉపసంహరించుకునే వరకు వెనకడుగు వేయబోమన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతగా భావించాలి. కానీ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసి నాణ్యమైన వైద్యం పొందే పేదవాడి హక్కును కాలరాసిందన్నారు. ఉచిత వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చేశారని, దీనిపై ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల్లోనూ తీవ్రమైన చర్చ జరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి విలయతాండవం చేసినా రాష్ట్రంలోని వైయస్ జగన్ నేతృత్వంలో సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రజల ప్రాణాలను కాపాడగలిగామని, నాడు కరోనా విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొన్న రాష్ట్రం ఏపీ మాత్రమేనని గుర్తుచేశారు. ప్రజారోగ్యం, సమస్యల పరిష్కారం పట్ల వైయస్ జగన్‌కి ఉన్న చిత్తశుద్దిని దేశం మొత్తం చూసిందన్నారు. ఆయన స్పందించిన తీరుకు ప్రపంచ నలుమూలల నుంచి ప్రశంసలు అందుకున్నారన్నారు. కరోనా భయాన్ని అడ్డం పెట్టుకుని ప్రైవేటు ఆస్పత్రులు ప్రజలను దోచుకుంటున్న తరుణంలో ఉచితంగా వైద్యం అందించి కరోనాను ఎదుర్కోవడంలో ప్రభుత్వ ఆస్పత్రులు పోషించిన పాత్ర గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులతో సమర్ధవంతంగా పనిచేయించుకోవడంలోనూ గత జగన్ నేతృత్వంలోని అధికారులు విజయవంతంగా పనిచేశారన్నారు. కూటమి ప్రభుత్వం వైద్యం పట్ల ప్రజల్లో భరోసా కల్పించలేకపోతోందని, ఇప్పుడు కరోనా లాంటి విపత్తు ఎదురైతే ప్రాణాలతో ఉంటామన్న ఆశ నేడు ప్రజల్లో సన్నగిల్లిపోయిందని ధర్మాన తెలిపారు. నాటి సీఎం వైయస్ జగన్ 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టి ఏడు కాలేజీలను పూర్తి చేశారని, కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటుపరం చేయాలనుకోవడం సరైన నిర్ణయం కాదని ధర్మాన ప్రసాదరావు అన్నారు.

# దంతపురి బౌద్ధ క్షేత్రం పరిరక్షణకు.. కృషి చేస్తాం

* మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం * సంస్కారవంతమైన జీవన విధానానికి దిక్సూచి బౌద్ధం * ద్రవిడ యూనివర్శిటీ మాజీ ఉపకులపతి ప్రో.కె.ఎస్.చలం * బౌద్ధ విజ్ఞాన వ్యాప్తికి సమ్మేళనాలు దోహదం * రిటైర్డ్ ఐడిఏఎస్ అధికారి పి.ఎస్.ఎన్.మూర్తి * బౌద్ధ సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తాం * లతా రాజా ఫౌండేషన్ అధినేత కె.కె.రాజా, డా.సిద్దోజీరావు, పి.ఎన్.ప్రవీణ్ కుమార్ * దంతపురిలో బౌద్ధ సమ్మేళనం * బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ * జై భీమ్, జై బుద్ధ నినాదాలతో జనసంద్రమైన దంతపురి

**శ్రీకాకుళం, అక్టోబరు 14(వార్త):**భోది సత్వ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ దమ్మ దీక్షా దినోత్సవం సందర్భంగా సరుబుజ్జిలి మండలంలోని దంతపురిలో మంగళవారం బౌద్ధ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దంతపురిలో ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కళ్లేపల్లి రామ్ గోపాల్, తైక్వాండో శ్రీను, డా.కంత వేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన బౌద్ధ సమ్మేళనం, అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిండి. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ దంతపురి బౌద్ధ క్షేత్రాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానన్నారు. ద్రవిడ్ యూనివర్శిటీ మాజీ ఉపకులపతి ప్రో. కె.ఎస్.చలం మాట్లాడుతూ సంస్కారవంతమైన జీవన విధానానికి దిక్సూచి బౌద్ధమన్నారు. బౌద్ధ విజ్ఞాన వ్యాప్తికి ఈ తరహా సమ్మేళనాలు దోహదపడతాయని రిటైర్డ్ ఐడిఏఎస్ అధికారి పి.ఎస్.ఎన్.మూర్తి అన్నారు. లతా రాజా ఫౌండేషన్ అధినేత కె.కె.రాజా, ఇంటర్నేషనల్ ఫోర్డ్ స్కాలర్ డా.సిద్దోజీరావు, ప్రిన్స్ ఫ్లవర్స్ ఎం.డి పి.ఎన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బౌద్ధ సాంస్కృతిక ఉద్య మాన్ని ముందుకు తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ గురుకుల కళాశాలల సమ న్వయ అధికారి వై.యశోద లక్ష్మీ, శ్రీకాకుళం తహసీల్దార్ శిర్ల గణపతి, దళిత ఆదివాసి బహుజన మైనార్టీ సంఘాల నాయకులు అంధవరపు ప్రసాద్, బాడాన దేవ భూషణరావు, బుడుమూరు రాజేష్, నటుకుల మోహన్, అంధవరపు సూరిబాబు, హారికా ప్రసాద్, దుంగ సుధాకర్, ముని శ్రీనివాసరావు, పిసిని చంద్రమోహన్, ఎస్‌విడి.మురళీ, నారాయణశెట్టి కిరణ్ కుమార్, గద్దె బోయిన కృష్ణ, బాన్న రాము, గ్లోబల్ విద్యా సంస్థల అధినేత ఎం.ప్రసాదరావు, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు వై.హరిబాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.మురళీ కృష్ణ, బడే కామరాజు, రాయి వేణుగోపాల్, బోనెల రమేష్, యజ్జల గురుమూర్తి, డి.రామప్పడు, ఆట్ల రాహుల్ కుమార్, పురుషోత్తం రాంబాబు, నేతల అప్పారావు, పాండ్రంకి శ్రీనివాసరావు, బూరవెల్లి కృష్ణార్జునరావు మాస్టారు, చల్లా రామరావు, యడ్ల జానకిరావు, రాయి సూర్యనారాయణ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలవలస గ్రామానికి చెందిన కొంచాడ సూర్యనారాయణ, గొల్లపల్లి నందేసు, లోపింటి నారాయణరావు, బొత్స బుద్దుడు, బొత్స వెంకటరమణ, ఊర్జాన శ్రీరామ్, గెడ్డాపు రమణ, వన్నల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



నౌపడ ఆసుపత్రిలో వృద్ధురాలు

# అస్వస్థతతో మృతి

**సంతబొమ్మాళి, అక్టోబరు14 (వార్త):** నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దుర్గాసి సావిత్రి (63) అనే వృద్ధురాలు అస్వస్థతకు గురై మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. పాత లింగూడు గ్రామానికి చెందిన సావిత్రి నౌపడ గ్రామానికి చెందిన బంధువుల ఇంట్లో ఆదివారం జరిగే కార్యక్రమానికి వచ్చింది. నీరసంగా ఉందంటూ ఆమె మంగళవారం నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకుంది. డాక్టర్లు సమ్మెలో ఉండటం వలన సిబ్బంది ఆమెకు టాబ్లెట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చారని బంధువులు తెలిపారు. ఇంటికి వచ్చిన ఆమె స్పృహ కోల్పోయింది. వెంటనే ఆమెను బంధువులు వెంటనే నౌపడ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ ఉన్న సిబ్బంది తక్షణమే వైద్యం అందించి సీపీఆర్ చేశారు. సమ్మెలో ఉన్న వైద్యాధికారిణుల ఆధ్వర్యంలో, అలాగే ఆసుపత్రికి నియమించిన ప్రత్యేక వైద్యాధికారిణి సలహాతో వైద్యం అందించినప్పటికీ ఆమె ప్రాణాలు దక్కలేదు. సమ్మెలో ఉన్న వైద్యాధికారులు ఆధ్వర్యంలో వైద్య చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం టెక్కలి తీసుకెళ్లేందుకు 108 వాహనం కోసం వేచి చూడగా, ఆమె మరణించింది. ఆమెకు సరైన సమయానికి నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది వైద్యం అందించినప్పటికీ సావిత్రమ్మ మృతి చెందిందని కుటుంబ సభ్యులు,



బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

### సమయ పాలన పాటించని స్టాఫ్ నర్స్..

నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్టాఫ్‌నర్స్‌ల కొరత ఉంది. అయితే ఉన్న ఇద్దరు స్టాఫ్ నర్స్‌లను ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఒకరిని, సాయంత్రం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ఒకరిని విధులు నిర్వహించాలని వైద్యాధికారులు డ్యూటీ చార్ట్ నియమించినట్లు తెలుస్తోంది. అయితే ఆరు గంటలకు రావాల్సిన స్టాఫ్ నర్స్ సుమారుగా గంట ఆలస్యంగా రావడం విశేషం. ఇటీవల నౌపడ ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పత్రికల్లో సైతం కథనాలు వెలువడుతున్నాయి. వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఆసుపత్రికి వచ్చి విచారణ చేపడుతున్నా కొందరు సిబ్బంది తీరులో మాత్రం మార్పు రాకపోవడం గమనార్హం.

## ఉమారుద్రకోటేశ్వర హుండీ ఆదాయం రూ.2.41లక్షలు



**శ్రీకాకుళం, అక్టోబరు 14(వార్త):** శ్రీకాకుళంలోని ఉమారుద్రకోటేశ్వరస్వామి ఆలయ హుండీలను మంగళవారం లెక్కించారు. ఈ లెక్కింపు ప్రధాన అర్చకులు ఎ.శ్రీరామమూర్తి, ధర్మకర్తల పాలక మండలి చైర్మన్ పి.దేవేంద్రనాయుడు, సభ్యులు జి.శివరామరాజు, కె.రమేష్, ఎస్. శ్రీదేవి, కె.కమల, పురజనులు, లలితా సహస్ర మండలి వారి సమక్షంలో జరిగింది. మందస గ్రూప్ దేవాలయాల కార్య నిర్వ హణాధికారి ఎస్.నాగేశ్వరరావు పర్యవేక్షించారు. 227 రోజులకు గాను రూ.2,41,968 ఆదాయం సమకూరిందని ఆలయ కార్య నిర్వహణాధికారిణి ఎం.సుకన్య తెలిపారు.

# డీలర్లూ..అక్రమాలకు పాల్పడొద్దు..!




సరుబుజ్జిలి మండలంలో డీలర్లు చేస్తున్న దోపిడీపై జాతీయ వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనమిదీ..

**-మండల డీలర్ల సంఘం అల్టిమేటం**

**-జాతీయ వార్త కథనానికి స్పందన**

**సరుబుజ్జిలి, అక్టోబరు14(వార్త):** డీలర్ల దోపిడీపై జాతీయ వార్త దినపత్రికలో వచ్చిన కథనంపై సరుబుజ్జిలి మండల డీలర్ల సంఘం స్పందించింది. ఎవరైనా తప్పు చేస్తే ఊరుకునేలేదని వారు స్పష్టం చేశారు. రేషన్ డీలర్లు లబ్ధిదారులకు ఇచ్చిన బియ్యం తూకంలో మోసగించవద్దని సూచించారు. బియ్యం తీసుకోవద్దని వారు స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న డీలర్ల సంఘం నాయకులు

# సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం

**-పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, అక్టోబరు 14(వార్త):** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మంగళవారం పలాస ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ వినతులపై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ప్రజా దర్బార్ లో ముఖ్యంగా నియోజకవర్గం నుంచి ప్రజలు పెన్షన్లు, రేషన్ కార్డుల సమస్యల కోసం వినతులు అందించారు. తమకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు కొందరు ఎమ్మెల్యే గౌతు శిరీషకు విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, నిరుద్యోగులకు త్వరలో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, ముఖ్యమంత్రి కూడా ఈ విషయంపై స్పందించారని, తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్లు, కాలువల నిర్మాణం వంటి కనీస వసతులపై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షకుడు గంగాధర్ మృతి



**సోంపేట, అక్టోబరు 14(వార్త):** సోంపేటకు చెందిన పర్యావరణ పరిరక్షణ కార్యకర్త సదాశివుని గంగాధర్ (48) మంగళవారం వేకువజామున మృతి చెందారు. దీంతో సోంపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందరితో స్నేహంగా ఉంటూ మరో వైపు సోంపేట పర్యావరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గంగాధర్ మృతిని పర్యావరణ ప్రేమికులు తట్టుకోలేకపోతున్నారు. కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ గంగాధర్ మృతి చెందడం పట్ల సోంపేటకు చెందిన పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వై కృష్ణమూర్తి, బీన ఢిల్లీ రావు, మత్స్యకార ఐక్యవేదిక ప్రతినిధులు కోరాడ చంద్రమోహన్, నిట్ట గోపాల్ తదితరులు తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. సోంపేట మండలంలో బాల ప్రాంతంగా పిలువబడే వేలాది ఎకరాల చిత్తడి నేలల్లో సుమారు 20 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం థర్మల్ విద్యుత్ కర్మాగారాన్ని మంజూరు చేయడంతో దీనికి వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ప్రజా ఉద్యమం ప్రారంభమైంది. ఆ ఉద్యమంలో భాగంగా సోంపేటలో 2166 రోజులపాటు పర్యావరణ పరిరక్షణ సంఘం, మత్స్యకార ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన రిలే నిరాహార దీక్షల శిబిరానికి గంగాధర్ ఇంచార్జ్ బాధ్యతలు వహించే వాడు. వేలాది రోజులపాటు వివిధ గ్రామాల నుంచి ఉద్యమానికి మద్దతుగా సానుభూతిపరులను సోంపేట రప్పించి నిరాహార దీక్షా శిబిరంలో రోజంతా కూర్చుండబెట్టే బాధ్యత తన భుజస్కందాలపై వేసుకున్నాడు. ఇలా కొనసాగిన ఉద్యమం 2010లో పోలీస్ కాల్పులకు దారి తీసిన సంగతి తెలిసిందే. అలాగే వేలాదిమందిపై ఉద్యమంలో పోలీస్ కేసులు కూడా నమోదు అవ్వగా వాటిలో గంగాధర్ పై ఇప్పటికే అనేక కేసులు ఉన్నాయి. ఎన్ని ఇక్కట్లు ఇబ్బందులు ఎదురైన చిత్తడి నేలలను కాపాడి పర్యావరణాన్ని పరిరక్షించాలన్న ధ్యేయంతో సాగిన పోరాటంలో గంగాధర్ పాత్ర ఎనలేనిది. ఆయన మృతి చెందడంతో భౌతికఖాయంపై పర్యావరణ జెండాను కప్పి పర్యావరణ పరిరక్షణ సంఘం నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు.

# వ్యాన్ క్యాబిన్లో పడి డ్రైవర్ మృతి

**వీరఘట్టం, అక్టోబరు14(వార్త):** వీరఘట్టంలోని స్టేట్ బ్యాంక్ ఎదురుగా మంగళవారం వ్యాన్ క్యాబిన్లో పడి డ్రైవర్ పెనుమాక రాజు (36) మృతి చెందారు. తూర్పుగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కు చెందిన ఈయన గోన సంచులు పట్టుకొని ఐచర్ వ్యాన్ వీర ఘట్టం వచ్చారు. అయితే కొత్తకోట వెంకటరమణ ఆయన షాపులో దించవలసిన గోను సంచులను అన్లోడ్ చేసేందుకు వీలుగా కట్లు విప్పుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి క్యాబిన్లో పడిపోయాడు. విషయం తెలుసుకున్న స్థానికులు అక్కడికి చేరుకొని ప్రాణాపాయం లేకుండా సత విదాలుగా ప్రయత్నం చేసినప్పటికీ విఫలమయ్యాయి అయితే. స్థానికులు వివిధ కోణాల్లో ఆయన ప్రాణాలు రక్షించేందుకు ప్రయత్నించినప్పటికీ వీలు లేకుండా పోయింది. స్థానికులు సహకారంతో ఈయన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిసింది.





## సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

**సోంపేట, అక్టోబరు 14(వార్త):** సీపీఆర్ విధానంపై మంగళవారం సోంపేటలోని సంస్కారభారతి డిగ్రీ కళాశాల ఫైనలియర్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు అధిక ఛాతీ నొప్పి వచ్చిన పరిస్థితుల్లో వారికి సీపీఆర్ ప్రక్రియను ఎలా చేపట్టాలో వివరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు కె.సత్యనారాయణ, ఎన్.ఉమాశంకర్, ప్రిన్సిపాల్ శ్రీరామ్, ఏవో పాపా రావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులకు సమగ్ర పోషణ అందించాలి




**ఇచ్ఛాపురం, అక్టోబరు14(వార్త):** చిన్నారులకు సమగ్ర పోషణ అందించాలని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో జరిగిన పోషణ మహ్ 2.0 కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్స్, ఇంచార్జ్ కౌన్సిలర్‌లు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్రపై శిక్షణ



**ఇచ్ఛాపురం, అక్టోబరు 14(వార్త):** ఇచ్ఛాపురం పురపాలక సంఘం కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మరియు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంయుక్తంగా వార్డు సచివాలయ కార్యదర్శులలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, మున్సిపల్ వేస్ట్ మేనేజ్మెంట్ చట్టాలు, ఘనబిద్రవ వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ లో ర్యాంకింగ్ మెరుగుపరుచుటకు వారిలో చైతన్యం నింపేందుకు ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమమునకు కమిషనర్ రమేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్రకుమార్, వార్డు సచివాలయ సిబ్బంది, సీనియర్ రిసోర్స్‌పర్సన్ వెంకటేశ్వరరావు, కమలేశ్వర్ పాల్గొన్నారు.

## బెల్లుపడలో రైతులకు యూరియా పంపిణీ

**ఇచ్ఛాపురం, అక్టోబరు14(వార్త):** ఇచ్ఛాపురం బెల్లుపడ సచివాలయంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. రాష్ట్ర బీసీ రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో లోపింటి తారకేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## జాతీయ క్రీడల్లో రాణించిన కీర్తిక



**నరసన్నపేట, అక్టోబరు14(వార్త):** జాతీయస్థాయిలో చత్తీస్ ఘడ్లో ఇటీవల జరిగిన గట్క పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించిన తంగి కీర్తికను ఘనంగా సత్కరించారు. మంగళవారం నరసన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బోర్డు)లో 10వ తరగతి చదువుతున్న కీర్తిక విజయం సాధించడంతో హెచ్ఎం ఎస్.శ్రీనివాసరావు ఆమెను అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. తమ పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చిందని కొనియాడారు. ఉపాధ్యాయులు ఆమెకు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.



## మూల్యాంకనం ఖచ్చితంగా నిర్వహించాలి

**నరసన్నపేట, అక్టోబరు14(వార్త):** ఉర్లాం ఉన్నత పాఠశాలలో ఎఫ్ఏ2 పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు మంగళవారం మధ్యాహ్నం పరిశీలించారు. విద్యార్థులు పరీక్షల రాసే విధానాన్ని పరిశీలించి సల హాలు సూచనలు అందించారు. పరీక్షలను ప్రభుత్వం సరఫరా చేసిన పుస్తకంలోనే రాయించాలని, ఖచ్చితమైన మూల్యాంకనం చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## 30 మంది పిల్లలకు ప్రత్యేక శిక్షణ



**సారవకోట, అక్టోబరు14(వార్త):** సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని జలుమూరు, సారవకోట మండలాల్లో పోషకాహార లోపంతో ఉన్న 30 మంది పిల్లలకు సంబంధించి, మంగళవారం సారవకోటలో అంగన్వాడీ కేంద్ర కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఆ పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రిమ్స్ శిక్షణ వైద్యాధికారి పి. తరుణ్ కుమార్ యార్లగడ్డ శిక్షణ అందించారు. సీడీపీఓ సిహెచ్ వంశీ ప్రియ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## తక్షణమే వీధుల్లోకి మహాదేవని తీసుకోవాలి

**పలాస, అక్టోబరు 14(వార్త):** గ్రామీణ తపాలా ఉద్యోగుల జాతీయ నాయకుడు మహాదేవయ్యని తిరిగి విధుల్లో తీసుకున్నంతవరకు అలుపెరగని పోరాటానికి సిద్ధం కావాలని రాష్ట్ర ఏఐజిడిఎస్ యుసహాయ కార్యదర్శి ఎన్ నందికేశ్వరరావు కాశీబుగ్గ ఒక ప్రకటనలో కోరారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా తపాలా సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట మధ్యాహ్నం 2 గంటల నుండి జరుగనున్న "మహాధర్నా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మహాధర్నాకు జిల్లా నలుమూలల నుండి అధికసంఖ్యలో ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## చేసిన సేవలే గుర్తింపుని తెచ్చిపడతాయి

**మెళియాపుట్టి, అక్టోబరు 14(వార్త):** ఉద్యోగి తన విధి నిర్వహణ కాలంలో ప్రజలకు చేసిన సేవలే గుర్తింపును తెచ్చిపెడతాయని విశ్రాంతి ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ ప్రతినిధి లింగాల సంజీవరావు మాస్టర్ అన్నారు. శిరియాకండి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్గా పదవీ విరమణ చేసిన యెన్ని బాలకృష్ణకు సన్మాన కార్యక్రమాన్ని పెద్ద పద్మాపురంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు లింగాల సంజీవరావు, విశ్రాంత అధ్యాపకులు మాలతి హరికృష్ణ, విశ్రాంత పోస్టుమాస్టర్ ఆదినారాయణ, పలువురు ఉపాధ్యాయులు, గ్రామ స్తులు మాట్లాడుతూ సుమారుగా 45 ఏళ్ల పాటు ప్రజలకు సేవ చేసి ఎటువంటి రిమార్కు లేకుండా ప్రజల ఆదరభిమానాలతో పదవీ విరమణ పొందడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. సన్మాన గ్రహీత బాలకృష్ణ మాట్లాడుతూ శాఖాధికారుల సూచనలు, సలహాల సహకారంతో సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు సేవ చేసే భాగ్యం భగవంతుడు కల్పించడం పూర్వజన్మ సుకృతమన్నారు. కార్యక్రమంలో బాలకృష్ణ కుటుంబీకులతో పాటు సన్నిహితులు, గ్రామస్తులు, మిత్రులు, సహచర పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**-ప్రజలకు మెరుగైన సేవలందించాలి**

**-ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి**

**-పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**




**పలాస, అక్టోబరు 14(వార్త):** ప్రతి ఒక్క అధికారి చిత్తశుద్ధితో పనిచేసే గ్రామ, వార్డు సచివాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. విధి నిర్వహణలో చక్కగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మంగళవారం పలాసలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలాస-కాశిబుగ్గ మున్సిపాల్టీ పరిధిలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందితో, పలాస మండల గ్రామ సచివాలయం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. "ప్రజలే ముందు' పేరుతో పలాస ఎమ్మెల్యే శిరీష ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సిబ్బందికి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల పరిధిలో సమస్యలు పరిష్కారం కానప్పుడు వాటిని ఉన్నతాధికారుల దృష్టికి సకాలంలో తీసుకువెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేసారు. కూటమి ప్రభుత్వ లక్ష్యాలను గుర్తెరిగి వాటి సాధనలో సచివాలయాల సిబ్బంది కూడా భాగస్వామ్యులై చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, పలాస-కాశిబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు, ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, ఎంపీడీవో వసంత్ కుమార్, గాలి కృష్ణారావు, పిరుకట్ల విఠల్రావు, లొడగల కామేశ్వరరావు, సచివాలయ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ, రచ్చబండ పోస్టర్ ఆవిష్కరణ



**కోటబొమ్మాళి, అక్టోబరు 14(వార్త):** వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేసానుసారం మండలం చిన్నసాన, జీయన్నపేట, తర్లిపేట, చీపుర్లపాడు పంచాయతీలో "ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం" యొక్క పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం చిన్న బమ్మిడి, పెద్ద బమ్మిడి, ఎత్తురాళ్లపాడు గ్రామాల్లో టెక్కలి నియోజకవర్గ ఇంచార్జి పేరాడ తిలక్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.

ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు హేమసుందర్ రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రామారావు,జెడ్పీటీసీ వెంకటరావు, నందిగాం ఎంపిపి శ్రీరామ్మూర్తి, స్థానిక సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు వినోద్, పెడాడ వెంకటరావు, బాగాది దివాకర్, జనార్ధన్ రెడ్డి, వైస్ ఎంపిపి దుక్క రోజారామక్రిష్ణ, సర్పంచ్లు ఎంపీటీసీలు కాళ్ళ సంజీవ్, గొద్దు చిరంజీవి, పొన్నాడ మోహన్, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారి శస్త్రచికిత్సకు ఆర్థికసాయం

**ఇచ్ఛాపురం, అక్టోబరు14(వార్త):** కొఠారి గ్రామనికి చెందిన పావని కుమార్తె దీయాఅనే చిన్న పాపకి (వయస్సు 1 సం.6 నెలలు) న్యూమోనియా వ్యాధి సోకింది. శ్రీకాకుళంలో ఉన్న రిమ్స్ హాస్పిటల్ లో వెంటిలేటర్పై వైద్యం అందిస్తున్నారు. పాప ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆ పాపకు మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు.తల్లితండ్రులు పేదవారు కూలీ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంత అంత మాత్రమే కావడంతో మెరుగైన వైద్యం కోసం దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఓ ఎస్ జి వైజాగ్ ఫౌండేషన్ జి ఎస్ ఫౌండేషన్ విజయనగరం నారాయణ తమ్ము శ్రావ్య,మను తమ్ము, మరియు సోషల్ మీడియా స్టేటస్ పెట్టిన మిత్రులు, బందువులు,క్లాస్ మెట్ లు కొఠారి గ్రామ యువత, ఫ్రెండ్స్, యువత, ఉద్యోగస్తులు,స్వచ్ఛంద సంస్థలు తరుపున తక్షణ సహాయంగా ఒక లక్ష ఆరు వందల రూపాయల నుకుటుంబ సభ్యులకు అందజేశారు.



# ప్రతీకార రాజకీయాలే కూటమి పాలన : కృష్ణచైతన్య




**జలుమూరు, అక్టోబరు14(వార్త):** పర్లాం గ్రామంలో పర్లాం-అంధవరం-మాకివలస, గొటివాడ గ్రామంలో గొటివాడ-కూర్మనాథపురం-రామయ్యవలస కార్య కర్తలతో వైసీపీ యువనేత డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కూటమి పాలనలో సంక్షేమం కంటే ప్రతీకార రాజకీయాలకే అధిక ప్రాధాన్యం లభిస్తోందని విమర్శించారు. వైసీపీ కార్యకర్తలను కక్షపూరితంగా ఇబ్బందులకు గురి చేయడం కూటమి ప్రధాన లక్ష్యంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులకు అండగా డిజిటల్ బుక్ ఆవిష్కరించారని తెలిపారు. ఈ వేదిక ద్వారా కార్యకర్తలే తమ ఇబ్బందులు, అన్యాయాలు, స్థానిక సమస్యలను నేరుగా నమోదు చేయగలరని వివరించారు. "కార్యకర్తల స్వరమే పార్టీ బలం. డిజిటల్ బుక్ ద్వారా ప్రతి కార్యకర్త అభిప్రాయానికి విలువ లభిస్తుంది," అని ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా ఇది సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే కొత్త రాజకీయ దిశగా అభివర్ణించవచ్చు. వైసీపీ యువనేత పేర్కొన్నట్లు, రాబోయే జగనన్న పాలనలో వైసీపీ కార్యకర్తలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

కార్యక్రమాలలో ఎంపీపీ వాన గోపి, జిల్లా ఉపాధ్యక్షులు బగ్గు రామకృష్ణ, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు దామ మన్మధరావు, మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు ధర్మాన జగన్ మోహన్, రాష్ట్ర కార్యదర్శి కొబగాపు నాగరాజు, యువజన నేతలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకుకు మరమ్మతులు


**నరసన్నపేట, అక్టోబరు14(వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీలో 1వ వార్డుకు చెందిన సత్యవరం గ్రామానికి గత వారం రోజులుగా తాగునీరు రాకపోవడంతో స్థానిక వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కదిలి వచ్చిన పంచాయతీ అధికారులు మంగళవారం మరమ్మతులు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఎక్కడ సమస్య ఉందో పరిశీలించి గుర్తించారు. వాటర్ ట్యాంకు వెళ్లవలసిన వాల్వ్ చెడిపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు.



# జీఎస్టీ తగ్గింపుతో పేదలకు ఎంతో మేలు

**-ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**

**నరసన్నపేట, అక్టోబరు14(వార్త):** నరసన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తగ్గించిన జీఎస్టీ ప్రకారం కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై నూతన జీఎస్టీ విధానం ప్రకారం రేట్లు అమలవుతున్నాయో లేదో ప్రజలు తెలుసుకోవాలని అవగాహన పెంచుకోవాలని వ్యాపారులు తప్పుడు జిఎస్టి బిల్స్ వేస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని క్షోరు. ప్రజలలో పన్నుల చెల్లింపు పట్ల అవగాహన పెంచడం, తగ్గించిన జిఎస్టి వలన ప్రజలకు ఎంతో మేలని జీఎస్టీ 2.0 ఫలాలు అందరికీ దక్కాలని పారదర్శకమైన వాణిజ్య వ్యవస్థను



బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని కొనియా డారు. కార్యక్రమంలో బగ్గు అర్చన, కార్పొరేషన్ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, జిఎస్టి అధికారులు, వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వైద్య సహాయం

**నరసన్నపేట, అక్టోబరు14(వార్త):** అంగన్వాడీ కేంద్రాలలో బరువు తక్కువ ఉన్న విద్యార్థులను గుర్తించి వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని శోభారాణి తెలిపారు. సోమవారం సాయంత్రం నరసన్నపేట స్థానిక కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. నరసన్నపేట, పోలాకిలలో 80 మంది బాలలు బరువు తక్కువగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరికి వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు



**జలుమూరు, అక్టోబరు14(వార్త):** విద్యా శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఫార్మేటివ్ అసెస్మెంట్-2 పరీక్షలు రెండవ రోజు పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, వరప్రసాదరావు తెలిపారు. మంగళవారం జలుమూరు మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను వారు ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే తక్షణమే వాటిని పరిష్కరించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

# సుడిదోమను ప్రారంభదశలోనే నివారించాలి



**కోటబొమ్మాళి, అక్టోబరు 14(వార్త):** వరిసాగుకు సోకిన సుడిదోమను ప్రారంభ దశలోనే నివారణ చర్యలు పాటించి అంతం చేయాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు రైతులకు సూచించారు. ఆయన మంగవారం మండలం కురుడు సచివాలయం పరిధిలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుడిదోమ నివారణకు పొలంలో ఉన్న నీటిని పూర్తిగా తీసివేసి ఆరబెట్టి ఎసిఫేట్ 1.5 గ్రాముల మందును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఉధృతి ఎక్కువగా ఉన్న వరి చేనుకు పైమెట్రోడ్కెన్ మందును 0.6 గ్రాములు, లేదా డ్కెనోఠిఫ్యూరాన్ మందును 0.4 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి మొదులు తడిచేటట్టు స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. అలాగే చీడపీడల నివారణ చర్యలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు రసాయన ఎరువులపైనే కాకుండా జీవన ఎరువులు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది ప్రవీణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెవిటమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం



**జలుమూరు, అక్టోబరు14(వార్త):** హుస్సేను పురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ చెవిటమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు స్థానికులు ఏర్పాటు చేస్తున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. మంగళవారం నుంచి మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఆశ్వీజ మాసంలో అమ్మ వారి ఉత్సవాలు జరపడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. భారీ స్థాయిలో భక్తులు తరలి వస్తారన్నారు.

# వైస్సార్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**ఇచ్చాపురం, అక్టోబరు14(వార్త):** బొడ్డబడ, కొలిగాం, కీర్తిపురం, పాయి తారికొలిగాం గ్రామాల్లో జిల్లా పరిషత్ చైర్పర్సన్, నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పిరియా విజయ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల వ్యవహారంలో అనుసరిస్తున్న ప్రైవేట్ తప్పుడు విధానాలకు నిరసిస్తూ, వైస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాలు ప్రజల నుంచి సేకరించే కార్యక్రమంలో భాగంగా, ప్రజలకు వివరిస్తూ, వినతి పత్రం పై సంతకాలు సేకరించే కార్యక్రమం చేపట్టారు. అలాగే వైస్సాసీపీ గ్రామ కమిటీ మరియు అనుబంధ కమిటీ ల నియామకం గూర్చి చర్చించారు.కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, ఎంపీపీ బోర పుష్ప, మాజీ ఎంపీపీ కారింగి మోహనరావు, సంతోష్ మండల, కారంగి త్రినాధ్, రామచంద్ర పాడి, ఉదయ్ బెహరా, గణాల చిరంజీవి, కేశవ్ బెహరా, విద్యాధర బెహరా,



ఢిల్లీ బెహరా, భాస్కర శెట్టి, అప్పన్న శెట్టి, ప్రకాష్ ప్రధాన్, సురేంద్ర నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్2 పరీక్షలను పరిశీలించిన ఎంఈఓ

**జలుమూరు, అక్టోబరు14(వార్త):** జలుమూరు మండలంలో నిర్వహిస్తున్న ఫార్మేటివ్ అసెస్మెంట్ 2 పరీక్షలను ఎంఈఓ బమ్మిడి మాధవరావు పరిశీలించారు. సోమవారం ప్రారంభమైన ఈ పరీక్షలలో భాగంగా పకడ్బందీగా పరీక్షల నిర్వహణ చేపట్టాలని హెచ్ఎం లను ఆదేశించారు. పరీక్షల వ్రాసే సమయంలో విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నట్లయితే తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.



# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి




**వీరఘట్టం, అక్టోబరు 14(వార్త):** నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఎంపీడీవో బి.వెంకటరమణ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్, వెలుగు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన వాలంటీర్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

రాష్ట్రంలో గల నిరక్షరాస్యులైన వయో జనులందరి అక్షరాస్యతను పెంపొందించి రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించడం కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి పదిమంది అభ్యాసకులకు ఒక వాలంటీర్ టీచర్ ను ఎంపిక చేసి వారి ద్వారా ఆ అభ్యాసకులకు 100 గంటలపాటు చదువు చెప్పడం ద్వారా అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని ఎవరు నిర్లక్ష్యం చేయకుండా శతశాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని 200 మంది వాలంటీర్ శిక్షణ ఉపాధ్యాయులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏపీఓ జి.సత్యమునాయుడు, ఏపీఎం కె.రాము తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546